అర్జీలు పెండింగ్‌లో ఉంచొద్దు

- కలెక్టర్ విజయేందిరబోయి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 9 : ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉంచొద్దని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆమె ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల, జిల్లా స్థాయిల్లో సమర్పించిన అర్జీలు, వినతులు పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మొత్తం 68 వినతులు రాగా సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలకు నివేదించారు.

చెల్లింపులు వేగవంతం చేయాలి

రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి చెల్లింపులు వేగంగా చేయాలని కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్‌లైన్‌లో ట్యాబ్ ఎంట్రీ త్వరగా పూర్తి చేయాలన్నారు.

శిక్షణ, ప్రశంసా పత్రాలు అందజేత

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, సెర్ప్ సంయుక్తంగా మహిళా సంఘాల సభ్యులకు 10 రోజులపాటు ఇచ్చిన ఇందిర మహిళా శక్తి మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ పూర్తయింది. చేమహిళలకు కలెక్టర్ పార్టిసిపేషన్, ప్రశంసా పత్రాలు అందజేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్‌డీవో నర్సింహులు, జిల్లా సహకార అధికారి శంకరాచారి, సెర్ప్, డీఆర్‌డీవో అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE CUM JMFC AT :: JADCHERLA.
O.S.NO: 212 Of 2024
Between:
1. Konduru Satish, S/o. Late K.Sambasiva Rao, 2. Konduru Naresh, S/o. Late K.Sambasiva Rao, 3. Musunuri Vijaya Durga Bhavani, W/o. Late Konduru Rajesh, 4. Konduru Karthikeya, S/o. Late Konduru Rajesh. ...Plaintiffs
AND
1. The Tahsildhar, Midjil Mandal, Mahboob Nagar District, T.S., 2. The Tahsildhar, Mandal Chandarlapadu, Krishna District, A.P., 3. The Tahsildhar, Mandal Pammarru, Krishna District, A.P. 4. ALL CONCERNED ...Defendants
To
All Concerned
Please take notice that the above suit is filed by the Plaintiffs for declaration that they are the only legal heirs of deceased late Konduru Sambasiva Rao, S/o. Late Konduru Nageshwara Rao, Late Konduru Padmavathi, W/o. Late Konduru Sambasiva Rao and Plaintiff No. 3 & 4 are the legal heirs of Late Sri Konduru Rajesh, S/o. Late Konduru Sambasiva Rao. The same is posted to 31-12-2024 for appearance in the abovesaid Court at 10.30 a.m. If anyone wants to defend the said suit shall attend the court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined.
(BY ORDER OF THE COURT)
Counsel for Plaintiffs
M.GOPAAL RAO, K.RAGHAVV GUPTA & K. PRASHANTHY GUPTA, Advocates
O/o. Flat No. 210, Kapil Apartments, Macha Bollarum, Alwal, 9246876472.

ప్రజావాణికి అధికారులు డుమ్మా

మిడ్జిల్, డిసెంబర్ 9 : ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు డుమ్మా కొట్టారు. కొంతమంది అధికారులు ఇలా వచ్చి అలా వెళ్లడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచాయి. మండల ప్రజలు తమ సమస్యలను అధికారులకు ఫిర్యాదు చేయడానికి రాగా పూర్తి స్థాయిలో అధికారులు లేకపోవడంతో ప్రజావాణి ఎందుకు నిర్వహిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

11న జాబ్‌మేళా

నారాయణపేట, డిసెంబర్ 9 : డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ తెలంగాణ వారు సికింద్రాబాద్‌లోని సర్దార్ పటేల్ కాలేజీ ఆవరణలో ఈనెల 11న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎలిజిబిలిటీ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, ఫార్మసీ, టెక్నికల్ విభాగాల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మహబూబ్‌నగర్ రీజియన్
సవరణ
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, 08-12-2024 (ఆదివారం) నాడు ప్రచురితమైన బంగారు ఆభరణముల వేలం తేదికి సంబంధించిన తేది: 22-12-2024 బదులుగా తేది: 27-12-2024 గా గమనించగలరు.
తేది:09-12-2024 సం/- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE ID.	VEHICLE DESCRIPTION	MODEL
1.	TS06FF2245	ETIOS D 4D VD DIESEL 5 SEATER	2016

పై వాహనం తేదీ : 10-12-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
Door No. 1-5-107/4/2, 2nd Floor, స్క్వేర్ టౌన్, మహబూబ్‌నగర్.
V. Krishna Goud 9666685933 | Ziauddin Mohd 9949237303

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.426 of 2022
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
M.Yaya Raju and others ... Opponents
To
NOTICE
1. M. Jaya Raju S/o M. Prabhudas, aged 54 years, Occ: Asst. Reserve Sub-Inspector No.1766, O/o A.R Platoon-8, A.R Head Quititers, Mahabubangar town & Dist., R/o H.No.5-12-17/7, R.T.C Colony, Old Palamoor, Mahabubnagar Town & Dist.
2. B. Narsimha S/o B. Anjilaiah, aged 50 years, Occ: Police Constable, (Emp.Id.1703848) O/o Govt. Railway Police, Mahabubnagar Town & Dist., R/o H.No. R.T.C Colony, Opp: ESSAR Petrol bank, Old Palamoor, Mahabubnagar Town & Dist.,
3. G. Bal Reddy S/o G. Kista Reddy, aged 53 years, Occ: Asst. Reserve Sub-Inspector No.1346, O/o A.R Platoon-6, A.R Head Quititers, Mahabubnagar town & Dist. R/o H.No.4-177/2, Maitrinagar, Mahabubnagar Town & Dist.
4. P. Ramulamma W/o Balaswamy, Aged 53 years, Occ: Record Asst., (Emp.Id.749953) O/o Social Welfare Office at Mahabubnagar Town & Dist., R/o H.No.1-7, Christianinpally, Mahabubnagar Dist., ...Opponents
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 28-12-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.317 of 2024
Between
SHIRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
Asma Parveen and others ... Opponents
To
NOTICE
1. Asma Parveen W/o Syed Wajed Ahmad, aged 36 years, Occ: Asma Sarees shop, R/o H.No.3-64/1, Nasurlabad Vg., of Jadcherla Mdl., Mahabubnagar Dist.,
2. Mohd. Naseeruddin S/o Mohd. Raheemuddin, aged 40 years, Occ: New Super Electricals, R/o H.No.1-9-118/B, Near Edga, Mahabubnagar Town and Dist.,
3. Bokka Keshavulu, S/o Arjunaiah, aged 50 years, Occ: Centring work, R/o H.No.1-41/1, Nasurlabad Vg., of Jadcherla Mdl, Mahabubnagar Dist.,
4. Syed Wajid Ahmad S/o Mohd. Syed Rasheed, aged 52 years, Occ: Real Estate Business, R/o Nasurlabad Vg., of Jadcherla Mdl, Mahabub nagar Dist., , ...Opponents 1 to 4
Claim for Recovery of Rs. 10,29,300/- (Rupees Ten Lakhs twenty nine thousands three hundred seventy nine only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabub nagar on 28-12-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
CHANGE OF NAME
I, SIRAJ UNNISA W/o LATE ABDUL NABI, Age 82 years, Occ: House wife, shall hence forth be known as SIRAJ NABI W/o ABDUL NABI, H.No. 2-73, Station Road, Kotha kota town(M), Wanaparthy Dist. Purpose of correction of Passport. Cell: 9440416680
WANTED
★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W) Additional Line
50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777748

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తాం
- ఆయా గ్రామాల మాజీ సర్పంచులు
- మండల మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు

నవాబ్‌పేట పోలీస్‌స్టేషన్‌లో తాజా మాజీ సర్పంచులు

జడ్చర్ల, డిసెంబర్ 9 : తెలంగాణ రాష్ట్రంలో 2019-2024 కాల వ్యవధిలో సర్పంచులుగా కొనసాగి చేసిన అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలనే కార్యక్రమం నిర్వహించేందుకు సమాయత్తం కావడం జరిగింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు మండల మాజీ సర్పంచులను తెల్లవారుజామున నుంచే ముందుస్తుగా వారి ఇండ్ల వద్ద అక్రమంగా అరెస్టు చేసి జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు పెండింగ్ బిల్లులు చెల్లించాలని లేక పోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు చేస్తుందన్నారు. టీఎస్‌ను టీజీగా మార్చడానికి రూ.2,700కోట్లు ఖర్చు చేసిందని, కాని కేవలం రూ.1300కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించక పోవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు సరైన సమయంలో అందక పోయినా సొంతగ్రామాన్ని అభివృద్ధి చేయాలని అన్ని పనులు చేశామని తెలిపారు. సమయంలో బిల్లులురాక అప్పుల పాలయ్యామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 2024 నెల చివరినాటికి బిల్లులు చెల్లించక పోతే నిరాహార దీక్షకు సైతం వెనుకాడమని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచులు ప్రణీల్‌చందర్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహులు ఉన్నారు.

ముందస్తు అరెస్టులు సరికావు

భూత్పూర్, డిసెంబర్ 9 : మాజీ సర్పంచులను రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా అరెస్టులు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ వెంకటయ్య అన్నారు. సోమవారం రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించేందుకు వెళ్తున్న మాజీ సర్పంచులను అరెస్ట్ చేయడం ప్రజాపాలన సిద్ధాంతమా? మాజీ సర్పంచులు తీవ్రవాదులా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవిలో ఉన్న సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం సొంత డబ్బులను వెచ్చించి పనులు చేశామని, అభివృద్ధికి చేసిన ఖర్చులకు ప్రభుత్వం వద్ద రికార్డులే ఉన్నాయని, వాటి ఆధారంగా డబ్బులను ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రజా స్వామ్యంలో ప్రభుత్వాన్ని అడగడం సరకాదా, అరెస్టులతో గొంతులు నొక్కతానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నర్సింహా గౌడ్ శేఖర్, శ్రీనునాయక్, యాదయ్య ఉన్నారు.

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 9 : గ్రామలా భివృద్ధికి వడ్డీలు తెచ్చి అభివృద్ధి పరిచినా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని రాష్ట్ర సర్పంచుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మాజీ సర్పంచులను సోమవారం ఉదయం మరికల్ పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా పల్లె గడ్డ, జిన్నారం గ్రామాల మాజీ సర్పంచులు ఆంజనేయులు, భాస్కర్ మాట్లాడుతూ చేసిన పనికి బిల్లులు ఇవ్వకుండ తెలంగాణ ప్రభుత్వం వేధిస్తుందని, వెంటనే పాత బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మద్దూర్‌లో..

మద్దూర్ (కొత్తపల్లి), డిసెంబర్ 9 : మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం ముందస్తుగా మద్దూర్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గ్రామాల అభివృద్ధి కోసం చేసిన డబ్బులను ప్రభుత్వం విడుదల చేయాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో మాజీ సర్పంచులు తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా నాగిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ వంచర్ల గోపాల్, రేణివాట్ల శంకర్‌ను ముందస్తుగా అరెస్టు చేసి మద్దూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బాలానగర్‌లో..

బాలానగర్, డిసెంబర్ 9 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు మాజీ సర్పంచులను సోమవారం ముందస్తు అరెస్టు చేశారు. పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరేందుకు యత్నించిన ఎని మిది మంది మాజీ సర్పంచులను అరెస్టు చేసినట్లు ఎస్సై తిరుపాజి తెలిపారు. అనంతరం సొంత పూచీక త్తుపై వదలివేసినట్లు చెప్పారు.

చిన్నచింతకుంటలో..

దేవరకద్రరూరల్(చిన్న చింతకుంట), డిసెంబర్ 9 : మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపు నిచ్చింది. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు తరలి వెళ్తున్న చిన్నచింతకుంట మండల మాజీ సర్పంచులను చిన్నచింతకుంట పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తుందని, అక్రమ అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను స్థానిక ఎస్సై విక్రమ్, పోలీసు సిబ్బంది అడ్డుకొని అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో గోపాల్‌గౌడ్, సుధాకర్ రెడ్డి, అబ్దుల్లా, వెంకటేశ్, చెన్నయ్య, పరశురాం, యాదయ్య, హన్మంతు ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట రూరల్, డిసెంబర్ 9 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సోమవారం మాజీ సర్పంచులు చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పేట మండలంలోని మాజీ సర్పంచులు లక్ష్మీపూర్ రామ్మోహన్, చిన్నజట్రం రాములు, బోయిన్‌పల్లి త్రివిక్రమరావులను హైదరాబాద్ వెళ్తుండగా అప్పక్‌పల్లి వద్ద రూరల్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకతుతో వారిని విడిచిపెట్టారు. అలాగే హైదరాబాద్‌లో కోటకొండ మాజీ సర్పంచ్ జయలక్ష్మి, ఊటకుంటతండా వెంకట్‌నాయక్, బొమ్మన్‌పాడ్ శ్రీనివాస్‌లను అరెస్టు చేసి బేగంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

మద్దూర్ : పోలీస్ స్టేషన్‌లో మాజీ సర్పంచులు

మరికల్ : మాజీ సర్పంచ్‌ను అరెస్టు చేసిన పోలీసులు

దేవరకద్రరూరల్ : మాజీ సర్పంచులను అరెస్ట్ చేసిన పోలీసులు

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

నారాయణపేట టౌన్, డిసెంబర్ 9 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బెన్‌షాలం అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 27ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదుదారులతో నేరుగా అర్జీలను స్వీకరించిన ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజావాణి, ప్రజాదర్బార్‌కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, ఏవో జయసుధ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేయాలి

జడ్చర్ల, డిసెంబర్ 9 : ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి బీసీ సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని బిజి జాగృతిసేన నాయకులు కోరారు. సోమవారం జడ్చర్లలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో బీసీ జాగృతి సేన మండల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నిరంజన్, ప్రధానకార్యదర్శి నర్సింహులు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ప్రతి వార్షిక బడ్జెట్‌లో బీసీల సమగ్ర అభివృద్ధికి రూ.30వేల కోట్లు కేటాయించాలని కోరారు. బీసీ కార్పొరేషన్, బీసీ ఫెడరేషన్‌ల ద్వారా బీసీ సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగ యువతకు 100శాతం రాయితీతో రుణాలు అందించి ఉపాధి కల్పించాలని కోరారు. గ్రామీణప్రాంతాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో నిరంజన్, నర్సింహులు, విజయకుమార్, మురళి, శివ, రాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

తాసీల్దార్‌కు వినతి

ధన్వాడ, డిసెంబర్ 9 : మండలంలోని మంత్రోనిపల్లి గ్రామంలో ఊర చెరువు సర్వే నెంబర్ 254, 255లో ఉన్న 16 ఎకరాల భూమిని కొందరు ఆక్రమించుకొని పంటలను సాగు చేస్తున్నరని, అట్టివారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ సింధుజాకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తాసీల్దార్ రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిష్టప్ప, హన్మంతు, రాములు, నర్సింహులు, వెంకటయ్య, కృష్ణయ్య, బాలరాజ్, తిమ్మయ్య ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఊట్కూర్, డిసెంబర్ 9 : రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి మార్కెట్‌లో అధిక ధరకు విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డీటీ కాళప్ప కథనం మేరకు మండలంలోని నిడుగుర్తి గ్రామానికి చెందిన రాజశేఖర్ ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తన ఇంట్లో అక్రమంగా నిల్వ చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం పోలీసులు, ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు డీటీ తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

ఊట్కూర్, డిసెంబర్ 9 : కుక్కల దాడిలో 50 గొర్రె పిల్లలు మృతి చెందిన ఘటన మండలంలోని పెద్దజట్రం గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కుర్వ చిన్న అంజన్న సోమవారం పొలంలో గొర్రెలను మేపేందుకు వదిలాడు. గొర్రెపిల్లలను వలతో వేశాడు. కాగా, సాయంత్రం కంచెలోకి ఊర కుక్కలు చొరబడి దాడిచేశాయి. దీంతో 50 పిల్లలు మృతి చెందగా.. రూ. 4లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నాడు. ఘటనా స్థలానికి మాజీ ఎంపీటీసీ కిరణ్‌కుమార్ వెళ్లి బాధిత రైతును పరామర్శించారు.

ఓటమి గెలుపునకు నాంది

- పేట శిక్షణ కలెక్టర్ గరిమనరుల

క్రీడాకారులను పరిచయం చేసుకున్న శిక్షణ కలెక్టర్ గరిమనరుల

మక్తల్, డిసెంబర్ 9 : ఓడి పోయిన వారు నిరుత్సాహపడొద్దని, ఓటమి గెలుపునకు నాంది అని నారాయణపేట శిక్షణ కలెక్టర్ గరిమనరుల పేర్కొన్నారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా మక్తల్ మినీ స్టేడియంలో క్రీడలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడారు. కార్యక్రమంలో తాసీల్దార్ సతీశ్‌కుమార్, డీవైఎస్‌వో వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, ఎంఈవో అనిల్‌గౌడ్, ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి, ఏఎస్సై ఆచారి, సైక్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గోపాలం, వార్డ్ ఆఫీసర్లు విష్ణు, శంకరయ్య, పీడీలు రూప, రాజేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, నరేశ్, ఈశ్వర్, పరంజ్యోతి, దీప, జగదీశ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షల నిర్వహణపై సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, డిసెంబర్ 9: ఈనెల 15, 16వ తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు మొత్తం 20,554 మంది అభ్యర్థులు హాజరుకానుండగా 54 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లు నిర్దేశిత వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణకు పోలీసు, రెవెన్యూ, విద్యా, ఆర్టీసీ, విద్యుత్తు శాఖ అధికారులు ఆయా శాఖల వారిగా చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణారెడ్డి, ఆర్డీవో నవీన్, డీఎం హెచ్‌వో డాక్టర్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ఓపెన్‌హౌస్

విద్యార్థినులకు ఆయుధాల వినియోగంపై వివరిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, డిసెంబర్ 9 : మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయ కవాతు మైదానంలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్పీ జానకి హాజరై మాట్లాడుతూ ఓపెన్ హౌజ్ ద్వారా పోలీసుశాఖను ప్రజలకు మరింత దగ్గర చేయడం, ప్రజాసమస్యలను నేరుగా వినడం, పోలీసుల కృషిని ప్రజలకు చూపించడమే ప్రధాన ఉద్దేశమన్నారు. అనంతరం పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు పోలీసు శాఖ పనితీరు, ఆయుధాలు, డాగ్‌స్క్వాడ్, ఆధునిక పరికరాలు, నేర పరిశోధనకు ఉపయోగించే వస్తువులు, దుండగులు, మావోయిస్టులను మట్టుబెట్టేందుకు ఉపయోగించే ఆయుధాలు వాటి వినియోగంపై వివరించారు. కార్యక్రమాల్లో అదనపు ఎస్పీ రాములు, ఏఆర్ అదనపు ఎస్పీ సురేశ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి సైబర్‌క్రైమ్ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, సైబర్ క్రైమ్ ఇన్ స్పెక్టర్ గోపాల్, మహబూబ్‌నగర్ సీఐలు అప్పయ్య, ఇజాజ్ అహ్మద్, శ్రీనివాసులు, ఆర్ ఐలు కృష్ణయ్య, నగేశ్ పాల్గొన్నారు.

గొర్రెల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి